*(గత సంచిక తరువాయి)*

చాలామంది దర్శనానికి వచ్చేముందు అట్లే అంటారు. పని అయిపోయిన తరువాత కొంత విదిల్చివెళ్లేవాళ్లు, తప్పదా? అని నసిగి యిచ్చే వాళ్లు, 'ఇంతెందుకండీ' అని అనుమానించి వెళ్లే

## డి. రామచంద్రరాజు

వాళ్లు, తరువాత పంపుతామని మొహం చాటేసేవాళ్లు-అందరూ నాకు తెలుసు. మరీ కారు పెట్టండి, నయాపైసలతో సహా ఇస్తామని తీరా రైల్వే స్టేషన్‌కో, ఎయిర్ పోర్టుకో కారు పంపిన తర్వాత, 'అవసరం లేదు. మా ఫ్రెండ్ లేదా ఎవరో అరేంజ్ చేశా'రని వెనక్కు పంపితే ఆ డబ్బు కూడా పైన పడుతుంది. మాకు మంచి రూమ్ కావాల. వెయ్యి రూపాయలైనా ఫరవాలేదు, రిజర్వు చేయండి' అని చెప్పి, చేసిన తరువాత 'ఇంత రూమ్ మాకు అవసరం లేదు' అని రెండొందల రూపాయల రూమ్‌లో దిగేవాళ్లు కూడా ఉన్నారు. పైసలతో సహా లెక్క వేసి అటెండర్లకు కూడా 'బక్షీషు' ఇచ్చి మరీ వెళ్లే అధికారులు, అనధికారులతో కూడా నాకు అనుభవమైంది. నా ఆలోచన అది కాదు.

తిరుపతిలో ఉద్యోగమంటే ఇదేనా?

000

''మీకు బుద్ధి లేదు. ఇడియట్స్,! రాస్కెల్స్!'' కమీషనర్ చిందులు వేస్తున్నాడు. ''ఆ అటెండర్, వాడికి బుద్ధి లేదు, మీకు శుద్ధీ లేదు! ఏ హోటల్ నుండి తెచ్చారీ భోజనం? చెత్త, చెత్త ఈ తిరుపతిలో ఇంతకుమించిన హోటళ్లు లేవా? ఛీ! మీకసలు ప్రోటోకాల్ అంటే తెలియదా?'' సుబ్రమణ్యం మీద చిందులేస్తున్నాడు కమిషనర్. మేమంతా బిక్క చచ్చిపోయి దూరంగా నిలబడి చూస్తూన్నాము.

''క్యారేజ్ భోజనం మూడు వందలు పెట్టి తెస్తే బాగాలేదంటున్నాడు దొరగారు!'' పక్కనున్న నా తోటి ఆఫీసర్, నాకు మాత్రమే వినబడేటట్లు అన్నాడు.

పద్మావతి గెస్ట్ హౌస్‌లో వున్న సిబ్బంది అంతా మా వైపు జాలిగా చూస్తున్నారు. రాత్రి పదకొండు గంటలు.

సుబ్రమణ్యం భయంతో సర్దిచెప్పబోయాడు. ఆయన వినలేదు. కొంచెం మాటలు తగ్గింతర్వాత, ''వేరే హోటల్ నుండి మళ్లీ భోజనం తెప్పిస్తాను సార్! సారీ సార్!'' అన్నాడు.

''నో! అవసరం లేదు. వాడు, వాడా అటెండర్‌ని వద్దని చెప్పండి. వాడికి శుభ్రత మీరు నేర్పించలేదు. వాడికి తెలీదు. గది నీట్‌గా లేదు. ఏ.సి. శబ్దం చేస్తూ వుంది. షవర్‌లో నీళ్లు రావడం లేదు. మీరు చూడాల్సిన పని లేదా?'' ఆయన ఆ రాత్రి పూట అరుస్తూనే వున్నాడు.

''ఇంతకూ అయ్యగారొచ్చింది దైవదర్శనానికా లేక మనకు శుభ్రత నేర్పించేదానికా?'' రామలింగం పెదవి దాటకుండానే అన్నాడు.

నాకు నవ్వు ఆగడం లేదు. నవ్వితే నా మీద ఎక్కడ విరుచుకు పడతాడోనని భయమేసి బలవంతంగా ఆపుకున్నాను. ''అసలు ఆ మాదిరి మొదట్లో ఎగరకపోతే తరువాత సరిగా ఎక్కడ పట్టించుకోకుండాపోతారోననే అర్థం అందులో వుంది'' అన్నాను నేను.


ఎలాగోలా సుబ్రమణ్యం ఆయనకు నచ్చచెప్పి నిద్రపుచ్చి, మేమంతా భోజనానికి పోయేటప్పటికీ ఒంటిగంటయింది.

''మొన్న నేషనల్ కమిషన్ మెంబరు నీరా శాస్త్రిగారొచ్చారు గదా! ఆమె కూడా ఈ టైపేనా? ఆ రోజు నాకు వీలవలేదు, రావడానికి'' అడిగాడు సుబ్రమణ్యం, నన్ను వుద్దేశించి.

మిగతావాళ్లు ఆ ప్రోటోకాల్ అనుభవాన్ని చెపుతానని నా వైపు చూశారు.

''లేదు. ఆమె ఓ డిఫరెంట్ పర్సన్. 'భోజనం మంచి హోటల్ నుండి తెస్తా'మంటే, 'నేనిక్కడికొచ్చింది దైవదర్శనానికి గానీ మీరు పెట్టే మంచి భోజనానికి కాదు' అంది'' అన్నాను.

# నమో వెంకటేశా!



వాళ్లకసలు నమ్మబుద్ధి కాలేదు.

"అవును, శాస్త్రిగారి వంశం గదా! ఆయనకు తగ్గ వారసులే అని పించింది. రూం బాడుగ నుండి కాఫీకీ, దర్శనానికీ అయిన మొత్తం యిచ్చి, 'మీ డబ్బేమీ నా కొరకు వెచ్చించలేదు గదా!' అని అడిగి మరీ వెళ్లింది. పేద విద్యార్థుల వసతిగృహానికి వచ్చి పిల్లలతో గడిపి, చేతిలో ఉన్న డబ్బులిచ్చి స్వీట్లు తెప్పించి పంచి, వారి క్షేమసమాచారాలు అడిగి వెళ్లింది.

"అరె! వింతగా వుంది గదా! ఏదేమైనా తిరుపతిలో కొత్త కొత్త అనుభవాలు చవిచూడవచ్చును. ఏదేమైనా ఇలాంటివాళ్లు సంవత్సరానికి ఒకర్వొస్తే చాలు. మన జీవితం ధన్యమైపోతుంది" అన్నాడు సుబ్రమణ్యం, నవ్వుతూ.

"ఈ అధికారం లేకుండా మామూలు మనుషులుగా వస్తే ఇక్కడ గమనించే దిక్కెవరు?" అక్కసు వెళ్లగక్కాడు, భక్తవత్సలం.

"అయినా మామూలుగా వచ్చే వాళ్ల భక్తి ముందు వీళ్ల భక్తి ఏపాటిది? వీళ్లు దర్శనానికి వచ్చి డాబూ, దర్పం చూపించుకునేందుకు తెచ్చిపెట్టుకున్న భక్తి ఇది!" రామలింగం అసహనాన్ని వెలిబుచ్చాడు.

"వీళ్లకసలు దేవుడంటే నమ్మకముండదు. సామాన్యుడు మనసా వాచా కర్మణా ఆచరిస్తే, వీళ్లేదో భయంతో దేవుడి ఎదుట సాష్టాంగపడతారు. అంతే గానీ వీళ్లకసలు దేవుడిపై శ్రద్ధ వుండదు" అన్నాను.

"'శ్రద్ధ'. అంటే నాకేమీ అర్థం కాలేదు" అన్నాడు సుందరం.

"వివరణ యిస్తే బాగుండదు" అన్నాను. వివరించాలని వున్నా ఎందుకో మనస్కరించలేదు.

"సరే అంతెందుకు? మీరు చెప్పే ఆ శ్రద్ధ మీకుందా?" అన్నాడు సుబ్రమణ్యం, నన్ను ఉద్దేశించి.

అందరూ మా యిద్దరి వైపూ చూస్తున్నారు. తప్పించుకోలేక నిలబడిపోయాను. పైఅధికారి గదా, సమాధానం చెప్పి తీరాల.

"ఉంది" అన్నాను. "కాబట్టే కమిషనర్ మాటలను తృణీకరిస్తున్నాను. ఆయన అన్న మాటలన్నీ మనకు తగలవు. ఆపై నుండి చూసే ఆ స్వామికే అన్నీ!"

వాళ్లకు అర్థం కాలేదు.

"సరే. నాకో అవకాశమివ్వండి, నిరూపిస్తాను" అన్నాను. ఆ మాట అనడమైతే సరే గాని, అప్పటికి నాకేమీ ఐడియాలేదు.

"అట్లే కానీ" అన్నారు అందరూ ఏకకంఠంతో. తరువాత ఆలోచించి ఓ నిర్ణయం తీసుకున్నాను. చూద్దాం. 'పోతే మన శృంఖలములు కాదే జయించడానికి ప్రపంచముంది.' మార్క్స్ గుర్తొచ్చాడు.

డైరెక్టర్ గారి ప్రోగ్రాం కాణిపాకం స్వయంభూ వినాయకస్వామి దర్శనంతో పూర్తి అయింది. ఆయన గారికి ఫేర్‌వెల్ చెప్పాము. ఖర్చుల సంగతి దేవుడెరుగు, కనీసం థ్యాంక్స్ కూడా చెప్పలేదు.

నిరాశ పడడం మాకు తప్పలేదు.

ఒకరి చేతిమీదుగా ఖర్చు చేయాలన్న నిబంధన వల్ల నేను మాత్రమే ఖర్చు పెట్టాను. చివరిలో లెక్కలన్నీ తేల్చితే పద్దెనిమిది వేల ఐదువందలు అయింది.

"ఇదిగో నా భాగం" అని సుబ్రమణ్యం లెక్క పెడుతున్నాడు. ముఖం అదో మాదిరి పెట్టి. సుందరం ఏడ్వలేక నవ్వలేక, జేబులో నుండి డబ్బు బలవంతంగా తీస్తున్నాడు.

"మీరెవ్వరూ డబ్బులు ఇవ్వాల్సిన పని లేదు" అన్నాను నేను.

"ఆ...!?" వాళ్లకు నమ్మబుద్ధిగాక నా వైపు "నిజమా?" అని చూశారు.

"నిజమే! మీరెవ్వరూ డబ్బు యివ్వాల్సిన పని లేదు" అన్నాను కచ్చితంగా.

"అర్థమైంది. కమిషనర్ అంతా ఇచ్చివెళ్లాడు కదా. మాకు తెలియకుండా?" అన్నాడు సుందరం, ఎగతాళిగా.

"లేదు!" తల అడ్డంగా వూపాను.

వాళ్లు అనుమానంగానే వున్నారు. నేనెందుకంటున్నానో వాళ్లకు అర్థం కాలేదు.

"ఈ ప్రోటోకాల్‌కు ఒక ముగింపు చెపుదాం. నేనే అంతా చూసుకుంటాను. మరేమీ యివ్వాల్సిన అవసరం లేదు" తిరిగి నొక్కిచెప్పాను.

"ఏమి నీ దగ్గర అంత ఎక్కువుందా? ఏదైనా జాక్ పాట్ కొట్టావా, అంత తెంపుగా చెపుతున్నావు!1" అన్నాడు నాయుడు.

"భక్తి! శ్రద్ధతో కూడిన భక్తి" అన్నాను చిరునవ్వుతో. అంతకు రెండు రోజుల ముందు హోటల్లో జరిగిన సంభాషణ వారికి గుర్తు కొచ్చింది.

"మేమేదో వుడికించాలని అంటే, దాన్ని సీరియస్‌గా తీసుకుంటే ఎలా?" అన్నాడు సుబ్రమణ్యం. 'ఎదుటి మనిషి మీద ఏం భారం పడితే ఎక్కడ బాధ పడతాడో' అని ఆయన బాధ. 'పాపం' చీమకు అపకారం చెయ్యడు. అన్యాయాన్ని ఎదిరించలేదు.

వాళ్లెన్ని విధాల చెప్పినా వినలేదు. "నాకు నిజంగా దేవుడి మీద గురి వుంటే, నా విశ్వాసం నిజమైనదే అయితే ఆ కమిషనర్ ఖర్చులు ఎందుకు ఇవ్వడో చూద్దాం" అన్నాను.

"వెళ్లిపోయింతరువాత యిచ్చేదేముంది?" అన్నాడు రామలింగం. "ఇదిగో సామీ. ఆ పాపం నాకెందుకూ?" అని, ఆయన భాగం నా జేబులో కుక్కబోయాడు.

"నా మాట వినండి. నన్ను బలవంతం చేయొద్దు. చూద్దాం ఈ ఒక్కసారికీ నాకు అవకాశం ఇవ్వండి." అన్నాను స్థిరంగా.

"మరీ బలవంతం వద్దు. మీరెప్పుడైనా మనసు మార్చుకొని

"మేమేదో వుడికించాలని అంటే దాన్ని సీరియస్‌గా తీసుకుంటే ఎలా?" అన్నాడు సుబ్రమణ్యం. 'ఎదుటి మనిషి మీద ఏం భారం పడితే ఎక్కడ బాధ పడతాడో' అని ఆయన బాధ. 'పాపం' చీమకు అపకారం చెయ్యడు. అన్యాయాన్ని ఎదిరించలేదు. వాళ్లెన్ని విధాల చెప్పినా వినలేదు. "నాకు నిజంగా దేవుడి మీద గురి వుంటే, నా విశ్వాసం నిజమైనదే అయితే ఆ కమిషనర్ ఖర్చులు ఎందుకు ఇవ్వడో చూద్దాం" అన్నాను.

అడిగితే మీకు కచ్చితంగా ఇస్తాం. దీన్ని అట్లే ఎత్తిపెట్టుకొని ఉంటాము" అని అందరూ సెలవు తీసుకున్నారు.

ఇంటికి వచ్చి శుభ్రంగా లెక్కలన్నీ వ్రాసి వీలైనకాడికి బిల్లులు జత చేసి. ప్రైవేటు లెటరు కమిషనర్ గారికి నీట్‌గా రాసి పంపాను.

000

"రాసి పంపావు సరే. మరేమైంది? చూడలేదేమో! కచ్చితంగా దాన్ని ఆయన చూసివుండి ఉంటే నీకీపాటికి శ్రీకాకుళమో, భద్రాచలం అడవులకో బదిలీ గ్యారంటీ! రెడీగా ఉండు, లేదంటే సస్పెన్షన్. ఏదో ఒకదాని మీద పెట్టి ఇవ్వకపోడు. నువ్వు పొరపాటు చేశావు" అన్నాడు రామలింగం నిట్టూరుస్తూ.

సుబ్బావధాని కోసం మేము పద్మావతి గెస్ట్ హౌస్‌లో ఎదురు చూస్తున్నాం. మా పైఅధికారి సుబ్రమణ్యం, సాయంత్రం వచ్చి కలుసుకుంటానని, కలెక్టర్ గారి మీటింగులో ఉన్నానని అవధాని గారికి చెప్పమని మాకు చెప్పివున్నాడు.

సుబ్బావధాని మా డిపార్టుమెంటు సలహా సంఘసభ్యుడు. రిటైరైనవాళ్లు, అధికార పార్టీ ముసలి కార్యకర్తలు, ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవలేనివాళ్లు సభ్యులుగా ఉండి, అధికారలాంఛనాలను ఈ విధంగా అనుభవిస్తుంటారు. వీరికి దేవుడి మీద భక్తి కలిగినప్పుడల్లా ఏదో ఒక అధికారికార్యక్రమమని ప్రోగ్రాం ఇచ్చి కుటుంబ సమేతంగా దిగబడిపోతారు. ప్రభుత్వం, టి.టి.డి. ఫ్రీగా వీళ్లకు సదుపాయాలు చేస్తారని, చెయ్యాలని ఆశపడతారు. కాని అదంతా పరోక్షంగా డిపార్టుమెంటు మీద పడుతుంది. ఈ పద్దుల కింద ప్రభుత్వం సెపరేట్‌గా డబ్బు కేటాయించదు. వీటిని భరించాలంటే ఏ డిపార్ట్‌మెంటు వాళ్లకైనా అనధికారపు వసూళ్లు తప్పవు. తెలిసిన వాళ్లు 'అయ్యో పాపం' అంటారు.

మధ్యాహ్నం వేళకు మద్రాసు నుండి కారులో వస్తామని చెప్పినా సాయంత్రానికి కూడా రాలేదు. రాత్రికి వస్తానన్న సుబ్రమణ్యం సాయంత్రానికి ఆగమేఘాల మీద పరుగెత్తి వచ్చాడు. వస్తూ వస్తూ నాకు పిడుగు లాంటి కవరు తెచ్చాడు. కవరు పైన 'ప్రత్యేకంగా' అని నా పేరు వ్రాసి ఉంది. పంపినవాళ్ల పేరు దగ్గర కమిషనర్ గారి పేరు అడ్రస్సు వుంది. లోపల విషయం అందరికీ తెలిసిపోయినట్లే వుంది.

మధ్యాహ్నం వేళకు మద్రాసు నుండి కారులో వస్తామని చెప్పినా సాయంత్రానికి కూడా రాలేదు. రాత్రికి వస్తానన్న సుబ్రమణ్యం సాయంత్రానికి ఆగమేఘాల మీద పరుగెత్తి వచ్చాడు. వస్తూ వస్తూ నాకు పిడుగు లాంటి కవరు తెచ్చాడు. కవరు పైన 'ప్రత్యేకంగా' అని నా పేరు వ్రాసి ఉంది. పంపినవాళ్ల పేరు దగ్గర కమిషనర్ గారి పేరు అడ్రస్సు వుంది. లోపల విషయం అందరికీ తెలిసిపోయినట్లే వుంది.

"సారీ! ఈ విషయంలో నేను ఏమీ చేయలేను. మీకు ఆ రోజే చెప్పాను. 'ఇవన్నీ తప్పవు. భరించాల' అని. మీరు ఆవేశపడిపోయి. చిన్నా, పెద్దా గమనించకుండా కమిషనర్ గారికేదో ఘాటుగానే రాసినట్లు ఉంది. దాని ఫలితమే ఇది!" అన్నాడు సుబ్రమణ్యం, విచారం ప్రకటిస్తున్నట్లు. ఇటువంటివాళ్లు ఏ పక్క అయినా మాట్లాడతారు. సక్సెస్ అయితే కంగ్రాట్స్ చెపుతారు. 'ఫెయిల్' అయితే చెప్పినా వినలేదంటారు.

ఆ కవరు చూస్తూనే నాకు చెమటలు పోసిన మాట వాస్తవం. కాసేపటిలో సర్దుకున్నాను. ఇటువంటివాటికి సిద్ధపడే నేను వున్నాను.

మిగతా మిత్రులంతా నాపై జాలి కురిపించారు. వాళ్లు చూపుల ద్వారా నాపై సానుభూతి కంటే అవహేళన తెలియజేసినట్లుగా నాకనిపించింది.

కవరు అందుకొని నిశ్శబ్దంగా డైరీలో పెట్టుకున్నాను. నేను చింపి దానిలో ఉండే సారాంశమేమిటో చెపుతాననీ, బోరుమని విలపిస్తాననీ ఆశపడిన నా మిత్రులు, అవాక్కయ్యారు.

"ఏమిటో చింపి చదవండి. బదిలీనా, ఇంకొకటా తెలుస్తుంది కదా!" అన్నాడు సుబ్రమణ్యం, నా పరిస్థితి అంచనా వేస్తూ.

నేనట్లే మాటలు రాక వాళ్ల దిక్కు చూస్తుండిపోయాను. అందరి హావభావాలు గమనిస్తూ వారి సానుభూతిని భరించడం ఎంత నరకమో నాకు ప్రత్యక్షంగా తెలుస్తూంది. కానీ దాన్ని కూడా 'ఫీల్' కాగలిగితే ఇంకా బాగుంటుంది కదా! అని నాకు ఆలోచన లేకపోలేదు.

"ఉదయం వచ్చింది. మీకు ఫోన్‌లో చెపితే ఆదుర్దాపడతారని చెప్పలేదు. నా కాపీ తరువాత పంపుతారట. ముందు ఇది మీకు ఇమ్మని ఫోన్‌లో మెసేజ్" అన్నాడు సుబ్రమణ్యం, తిరిగి వివరణయిస్తూ.

మా మధ్య కాసేపు నిశ్శబ్దం తాండవించింది. విషయాన్ని పలచన చేయాలని సుబ్బావధాని గారి వెహికల్ ఎక్కడుందో, ఆయన ఇక్కడికి వచ్చేందుకు ఎంత సమయం పడుతుందో, ఏమేమి దర్శనాలకు ఏర్పాటు చేశారో అని, మిగతావాళ్లతో విచారించాడు సుబ్రమణ్యం. అంతకు ముందంతా నేన ముందుండి నడిపించేవాడిని. అటువంటిది, ఇపుడు నా ప్రమేయం లేనట్లు వాళ్లే మాట్లాడుకొని, ప్రోగ్రాంలో మార్పులు చేర్పులు చూస్తున్నారు. 'అంతలోనే ఎంత మార్పు' నేను గమనించలేకపోలేదు.

ఆ కాసేపు నాకు నవ్వాలో, ఏడవాలో తెలియని పరిస్థితి. కమిషనర్‌తో ధిక్కారంగా ప్రవర్తించినందుకు గర్వపడాలా? ఆయన చేత చావు దెబ్బ తిన్నందుకు చింతపడాలా? కానీ, అయిందేదో అయింది. ఇటువంటి సమయంలోనే ఆ వ్యక్తి హుందాతనం బయటపడేది. మరి కమిషనర్‌కు రాసేముందు ఉన్న నా ధైర్యం ఏమైంది? నిజంగా దైవభక్తి ఉండేవాళ్లు, సమస్యల నుండి పారిపోతారా? ఫలితమేదైనా సరే, అనుభవిస్తారు!

ఆ గెస్ట్‌హౌస్ నుండి చూస్తే తిరుమలగిరులు హుందాగా నిబ్బరంగా మానవమానసాన్ని తిలకించి నవ్వుతున్నట్లు అనిపించాయి. నేను చేసింది రైటో, కాదో చర్చ జరుపుతున్నట్లున్నాయి.

ఆ కాసేపటి నా ఆలోచన కవరు విషయాన్ని మరుగుపరచింది. మొదట్లో కలిగిన అలజడి తగ్గి, ప్రశాంతతను మెల్లమెల్లగా కలుగజేసింది. మరి మొదట్లోనే ఈ ప్రశాంతత ఎందుకు లేదు? ఊహించనివి జరిగితే కలిగే అదురుపాటు. సుఖదుఃఖాలను సమంగా స్వీకరించకలిగేవాడే సిసలైన ఆధ్యాత్మికవాది.

ఇప్పుడు నా ఆలోచన మారిపోయింది. ఇది నాకు 'పనిష్‌మెంట్' అని ఎందుకు భావించాల? కమిషనర్ గారి కళ్లు తెరిపించేందుకు నేను చేసిన ప్రయత్నమనీ, ఓడిపోతామని తెలిసీ చేసిన యుద్ధమనీ, ఎందుకు భావించకూడదు?

ఏది ఏమైనా, ఏమీ చేయకుండా 'చేవ' లేక బ్రతికే వీరందరి కంటే నేనెంతో అధికుడననీ, గాయపడినా గర్వపడే పని చేశాననీ, నాకనిపించింది.

సరే! ఈ గుంజాటన ఎందుకు? 'జరిగిందేమైనా సరే, నేను ఇష్టపడతాను' అనుకొని కవరు చించాను. 'జరిగిన పరిణామాన్ని ఒప్పుకుంటే దుఃఖముండదు' బుద్ధుని బోధన గుర్తుకు వచ్చింది. కవరులో నుండి ఓ జాబుతో పాటు ఓ 'చెక్' బయటపడింది. మొదట నేనే తేరుకొని, కమిషనర్ గారి హుందాతనానికి ఆనందపడ్డాను.

"ఆ!" అంటూ అందరూ ఆశ్చర్యంగా చూశారు.